


నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి



ఆదివారం 28 సెప్టెంబర్ 2025 6 పేజీలు


### జెడ్.పి.టి.సి, ఎం.పి.పి స్థానాలకు

# రిజర్వేషన్ల ఖరారు

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి**

**- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కొనసాగిన ప్రక్రియ**



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి, ఎం పి.పి స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ రిజర్వేషన్ లు ఖరారు చేయడం జరిగిందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో అదనపు కలెక్టర్ అంకిత్, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, డిప్యూటీ సీ.ఈ.ఓ సాయన్నలతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. జిల్లాలోని 31 జెడ్.పి.టి.సి, ఎం పి.పి స్థానాల కోసం ఎస్.సి, ఎస్.టి, బి.సి, జనరల్ రిజర్వేషన్లను వీడియో రికార్డింగ్ మధ్యన, నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా రిజర్వేషన్లు ఖరారు చేశారు. 2011 జనాభా ప్రాతిపదికన ఎస్.సి, ఎస్.టి రిజర్వేషన్లు, బీ.సీ డెడికేషన్ కమిషన్ నివేదికను అనుసరిస్తూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా బి.సి రిజర్వేషన్ కేటాయింపులు చేశామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని మొత్తం 31 జెడ్.పి.టి.సి స్థానాలకు గాను ఎస్.టి లకు 3 స్థానాలు రిజర్వ్ అయ్యాయని, అందులో ఒకటి మహిళకు రిజర్వ్ అయ్యిందని కలెక్టర్ తెలిపారు. ఎస్.సిలకు 5 జెడ్.పీ.టీ.సి స్థానాలు రిజర్వ్ కాగా, మహిళలకు 2 స్థానాలు కేటాయించబడ్డాయని అన్నారు. బీ.సి లకు 13 స్థానాలు రిజర్వ్ కాగా, వీటిలో 6 స్థానాలు మహిళలకు కేటాయించబడినాయని తెలిపారు. మిగతా 10 మండలాలు జనరల్ కేటగిరిలో ఉండగా, వీటిలో 5 (మిగతా 2లో)

### అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లతో విరివిగా

# ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

**- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ**

**- కలెక్టర్ తో కలిసి ఏ.టీ.సీ సెంటర్లకు ప్రారంభోత్సవాలు..**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నెలకొల్పిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో నైపుణ్యంతో కూడిన శిక్షణ పొందడం ద్వారా యువతకు విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అందుబాటులోకి తెచ్చిన 65 అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను శనివారం హైదరాబాద్ లోని మల్లెపల్లి ఏ.టీ.సీ సెంటర్ నుండి మంత్రులు జి.వివేక్ వెంకటస్వామి, డి.శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్



విధానం ద్వారా లాంచనంగా ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగానే నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని శివాజీనగర్ లో గల ప్రభుత్వ పారిశ్రామిక (మిగతా 2లో)





### తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకై మలిదశ ఉద్యమ నాయకుడు

# కొండా లక్ష్మణ్ బాపూజీ

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

2లో

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**





### కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం

# అండగా ఉంటుంది

**- అర్హులైన అందరికీ కూడా ఇందిరమ్మ ఇండ్లు**

**-ఏఐటీయుసి రాష్ట్ర రెండవ మహాసభలో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రతి కార్మికుడికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా, వారి హక్కులను కాపాడడానికి ఎంతో కృషి చేస్తుందని నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలీ, దడువాయి చాట స్వీపర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర రెండవ మహాసభల సమావేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని కార్మికులకు అండగా ఉంటామన్నారు. గత పది ఏళ్లలో మార్కెట్ యార్డ్ ఉందా లేద అన్నట్టుగా ఉండేదని, రైతు బిడ్డను మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించిన  తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన (మిగతా 2లో)








# బతుకమ్మ సంబరాల్లో పోచారం దంపతులు

**సూర్య నసురుల్లాబాద్**

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం దుర్కి శివారులో గల నర్సింగ్ కాలేజలో ప్రిన్సిపాల్ శ్రీమతి భూలక్ష్మి ఆధ్వ ర్యంలో బతుకమ్మ సంబరాలు శనివారం ఘనంగా (మిగతా 2లో)

# తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకై మలిదశ ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

శనివారం జిల్లా కేంద్రంలోని %జ.నా.×% చర్చి ఎదురుగా గల కొండ లక్మణ్ బాపూజీ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొండ లక్మణ్ బాపూజీ జయంతి ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కొండ లక్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొండ లక్మణ్ బాపూజీ నిజాం నిరంకుశ విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించిన మహనీయ నేత అని అన్నారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించారని అని ముఖ్య భూమిక పోషించారని అన్నారు. ఆయన చూపిన పోరాటపటిమ నేటితనానికి ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్, సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్, బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, రాజయ్య, నాగరాజు, ఆజాద్, వినోద్, పవన్, జీవన్, శాంతయ్య, నరేష్, %ఒచీ+ాం% జిల్లా అధ్యక్షులు వెంకటరెడ్డి, కార్యదర్శి నాగరాజు, బీసీ సంఘం నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు షేర్ల రాములు, లక్మి నర్సింలు, చాట్ల రాజేశ్వర్, సబ్బాని హరి, అవధూత నరేందర్ జిల్లా అధికారులు మరియు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లతో విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

**(మొదటి పేజి తరువాయి)**

శిక్షణ సంస్థ (ఐ.టీ.ఐ) ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు ఏ.టీ.సీ కేంద్రాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ప్రారంభించారు. ఏ.టీ.సీ కేంద్రాలలో వివిధ కోర్సులలో శిక్షణ అందించేందుకు వీలుగా నెలకొల్పిన ఆధునిక యంత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా, సరికొత్త సాంకేతికత అంశాలతో యువతలో నైపుణ్యాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఏ.టీ.సీ కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు. అదే సమయంలో పారిశ్రామిక అవసరాలకు నైపుణ్యం కలిగిన అభ్యర్థులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ మేరకు నిజామాబాద్ జిల్లాలోని బోధన్, కమ్మర్పల్లి, భీంగల్, నిజామాబాద్ లలో ఐదు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఒక్కో ఏ.టీ.సీ సెంటర్ కు రూ. 4.70 కోట్ల నిధులను ఖర్చు చేశారని వివరించారు. మొదటి ఏడాది ఆరు కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతోందని, క్రమక్రమంగా మార్కెట్ డిమాండ్ ఉన్న మరిన్ని ఆధునిక కోర్సులలో శిక్షణ అందించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని అన్నారు. టాటా కన్సల్టెన్సీ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుని ఏ.టీ.సీ కేంద్రాలలో శిక్షణ ఇప్పిస్తోందని, దీని వల్ల విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ప్లేస్ మెంట్ గ్యారంటీ ఉందన్నారు. అంతేకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలలో, మల్టీ నేషనల్ కంపెనీలలో ఆకర్షణీయ వేతనాలపై కొలువులు పొందేందుకు ఆస్కారం ఉంటుందని, స్వయం ఉపాధికి కూడా ఆ కోర్సులు ఊతమందిస్తాయని షబ్బీర్ అలీ అన్నారు. ఈ అవకాశాన్ని యువతీ, యువకులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఏ.టీ.సీ కేంద్రాల ప్రిన్సిపాల్స్, ఇన్ స్ట్రక్టర్లు, శిక్షణ పొందుతున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

# కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

**(మొదటి పేజి తరువాయి)**

తర్వాత మార్కెట్ కళకళలాడుతుందన్నారు. మార్కెట్ యార్డ్ కార్మికులకు అండగా మేముంటామని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. 130 మందికి ఇల్లు లేవని నా దృష్టికి వచ్చిందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఇండ్లు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అర్హులైన అందరికీ కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేలా ఏర్పాటు చేస్తామన్నారు. 65 సంవత్సరాల పెంపు ఈఎస్ ఐ, ప్రావిడెంట్ ఫండ్ ఇచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెతామన్నారు. ప్రమాదంలో చనిపోయిన వారికి లక్ష రూపాయలు ఇచ్చేలా చూస్తామన్నారు. సిపిఐ మిత్ర పక్ష పార్టీ అని తప్పకుండా కార్మిక కార్ధకులకు అండగా ఉంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్మిక కర్షక పార్టీ అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడం లక్ష్యంగా ముందుకు వెళున్నమన్నారు. 200 కోట్ల మహిళలు బస్సులలో ప్రయాణించారని, 6800 కోట్లు మహిళ్ళకు మిగిలిపోయాని గుర్తు చేశారు. సమస్యలు అన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పూర్తి చేసేలా చూస్తామన్నారు. ఆసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం విద్యా, వైద్యం, పెన్షన్ తో పాటు గుడు కల్పించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్, రాష్ట్ర మార్కెట్ కమిటీ చైర్మన్ల సంఘం అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి మాట్లాడుతూ..మార్కెట్ లో కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామన్నారు. గతంలో పరిపాలన చేసిన ప్రభుత్వం కార్మికుల పట్ల చిన్న చూపు చూనారని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మార్కెట్ లో లైసెన్సులు రెన్యువల్ చేయడం జరిగిందన్నారు. వ్యాపారస్తులను కొంత ఇబ్బంది పెట్టిన గాని కార్మికులను మాత్రం ఏనాడూ నిర్లక్ష్యం చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలతో పాటు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సహాయ సహకాంాలతో మార్కెట్ అభివృద్ధి కి నా వంతు కృషి చేస్తానని అన్నారు. మార్కెట్ యార్డు లో రైతులకు, కార్మికుల కోసం ఉచిత భోజన క్యాంటీన్ ఏర్పాటు చేయనున్నమన్నారు. సిర్ప లింగం ఆధ్వర్యంలో కళ ప్రదర్శన ఆకట్టుకుంది. మార్కెట్ హామాలీ దడువాయి చాటా స్వీకర్ వర్కర్లకు గుర్తింపు కార్డులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలోముఖ్య అతిథి సిపిఐ ఎమ్మెల్యే, రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబ శివ రావు, మార్కెట్ యార్డ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మునీశ్వర్, ఏఐటిసి రాష్ట్ర కార్యదర్శి విలాస్, వరంగల్ మార్కెట్ యార్డ్ యూనియన్ అధ్యక్షులు రమేష్, జనగామ జిల్లా మార్కెట్ యార్డ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు శివాజీ వేణువామల మార్కెట్ అధ్యక్షులు కృష్ణ జనగామ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు యాకూబ్. నిజామాబాద్ జిల్లా హమాలీ యునియన్ అధ్యక్షులు పరుశురాం, జిల్లా దడువాయి యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస గౌడ్, జిల్లా గుమస్తా అధ్యక్షులు బాలాంజనేయులు, కూరగాయ వర్తకుల సంఘం అధ్యక్షులు కోబులింగం, హమాలి కార్యదర్శి శ్రీహరి, చాటా వర్కర్ యునియన్ అధ్యక్షురాలు అనసూయ, కూరగాయల వార్తకుల సంఘం ప్రధాన కార్యదర్శి కండ్లకోయ ప్రసాద్, వ్యవసాయ మర్చంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కమల్ కిషోర్ ఇనాని, మల్లేష్, స్వరూప రాణి, వివిధ జిల్లాలకు చెందిన మార్కెట్ యార్డ్ వర్కర్ మహిళలు ,పురుషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మురికి కూపంలో ప్రభుత్వ కార్యాలయాలు

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని స్థానిక పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలో మురికి కాలువలు లేక మురికి నీరు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో స్థానికులతో పాటు అక్కడ ఉన్న గ్రామ పాలన అధికారి కార్యాలయం, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆరోపించారు. పోస్ట్ ఆఫీస్ వద్ద మురికి కాలువలు పేరుకుపోవడంతో వర్షం కురిసినప్పుడు మురికి నీరు రోడ్డుపైకి వచ్చి చేరుతుందని, దీంతో స్థానికులు అనారోగ్య పాలవుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురికి కాల్వలను శుభ్రం చేయాలని, నూతన మురికి కాల్వలను నిర్మించాలని ఉద్యోగులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## జెడ్.పి.టి.సి, ఎం.పి.పి స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు

**(మొదటి పేజి తరువాయి)**

స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని వివరించారు. అదేవిధంగా జిల్లాలోని 31 ఎం.పీ.పీ స్థానాలకు గాను ఎస్.టిలకు 3 స్థానాలు రిజర్వ్ అయ్యాయని, అందులో ఒకటి మహిళకు రిజర్వ్ అయ్యిందని కలెక్టర్ తెలిపారు. ఎస్.సి లకు 5 ఎం.పీ.పీ స్థానాలు రిజర్వ్ కాగా, మహిళలకు 2 స్థానాలు కేటాయించబడ్డాయని అన్నారు. బీ.సి లకు 13 స్థానాలు రిజర్వ్ కాగా, వీటిలో 6 స్థానాలు మహిళలకు కేటాయించబడినాయని తెలిపారు. మిగతా 10 మండలాలు జనరల్ కేటగిరిలో ఉండగా, వీటిలో 5 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. ఖరారైన రిజర్వేషన్ల వివరాలను ప్రభుత్వానికి, ఎన్నికల కమిషన్ కు నివేదించడం జరుగుతుందని తెలిపారు.

## బతుకమ్మ సంబరాల్లో పోచారం దంపతులు.

**(మొదటి పేజి తరువాయి)**

నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదా రులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి సతీమణి పుష్పతో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే దంపతులు విద్యార్థినులతో కలిసి బతుకమ్మ ఆడుతూ,పూల బతుకమ్మను ఆరాధించారు. మహిళ ల పండుగ బతుకమ్మను సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలని,తెలంగాణ సాంస్కృతిక గుర్తింపుకు ప్రతీకగా బతుకమ్మ నిలిచిందని పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. కార్యక్రమంలో బిర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి దుర్గం శ్యామల,మండల ప్రజాప్రతినిధు లు,నాయకులు, అధ్యాపకులు,విద్యార్థినులు పాల్గొని ఉత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు.

## విద్యుదాఘాతంతో బాలుడి మృతి

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన చింత అభినయ్ (15) అనే బాలుడు విద్యుత్ షాక్ తో మృతి చెందడం జరిగింది. మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం చింత అభినయ్ తన తండ్రి ప్రవీణ్ రెడ్డితో కలిసి పొలానికి నీరు పెట్టడానికి వెళ్లగా మోటార్ స్టార్టరు వద్ద కరెంట్ ఆపే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు వైర్లను తాకడంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే అపస్మారక స్థితిలోకి వెళ్లగా తండ్రి ప్రవీణ్ రెడ్డి కేకలు వేయగా పక్క పొలం వారు వచ్చి కర్ర సహాయంతో బాలుడిని పక్కకు నెట్టగా హుటాహుటిన నిజామాబాద్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తండ్రి ప్రవీణ్ రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## అనారోగ్యంతో ఆత్మహత్య

**సూర్య- నవీపేట్**



మండలంలోని బినోల గ్రామానికి చెందిన మంత పోశెట్టి (56) అనే వ్యక్తి గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. చాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డి మందు తాగి కింద పడిపోగా గమనించిన గ్రామస్తులు 108 అంబులెన్స్ లో జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. శనివారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. భార్య విజయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## నిజాంసాగర్ 15 గేట్ల ద్వారా నీటి విడుదల

**సూర్య నిజాంసాగర్**

నిజాంసాగర్ ప్రాజెక్టు 15 వరద గేట్ల ద్వారా 1 లక్ష 9,470 క్యూసెక్కుల నీటిని మంజీరాలోకి విడుదల చేస్తున్నట్లు నీటిపారుదల శాఖ ఏఈఈ అక్షయ్ తెలిపారు. శనివారం సాయంత్రానికి ప్రాజెక్టులోకి ఎగువ పరివాహక ప్రాంతంలో నుండి 1 లక్ష 7,363 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లోగ వచ్చి చేరుతుందన్నారు ప్రధాన కాలువ ద్వారా 1250 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతుందన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్ట సామర్థ్యం 1405 అడుగులకు గాను 1401.39 అడుగుల నీరు ప్రాజెక్టులో నిల్వ ఉందని, టీఎంసీలలో 17.80 టిఎంసిలకు గాను 12.94 టీఎంసీల నీరు నిలువ ఉందన్నారు. దిగువ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంజీరా లోకి వెళ్ళవద్దని ఆయన ప్రజలకు సూచించారు.



సూర్య
www.suryaa.com



# డాక్టర్ బాలు ను అభినందించిన హైకోర్టు న్యాయమూర్తి నందికొండ నరసింహారావు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వ యకర్త డాక్టర్ బాలు ను హైకోర్టు న్యాయమూర్తి నందికొండ నరసింహారావు అభినందించి ,సన్మా నించడం జరిగింది. 18 సంవత్సరాల నుండి ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందజేయడం, తలసేమియా వ్యాధితో బాధడుతున్న చిన్నారుల కోసం రెండు సంవత్సరాలలో ఐదువేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం,వ్యక్తిగతంగా 77 సార్లు రక్తదానం చేసినందుకు గాను అభినందించి, సన్మానించడం జరిగింది. ఈ అవకాశాన్ని




కల్పించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ హెచ్ వి ఆర్ ఆర్ వరప్రసాద్,జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి నాగరాణి, సూపర్ఇండెంట్ వంచ చంద్రసేన్ రెడ్డి లకు డాక్టర్ బాలు కృతజ్ఞతలు తెలియ జేశారు. రానున్న రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహించి తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలకు కాపాడ డానికి మరింతగా కామారెడ్డి రక్తదాతల సమూ హం ఇంటర్నేషనల్ వైశ్యఫిడరేషన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలు సంయుక్తంగాకృషి చేస్తా మని అన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడు తున్న చిన్నారుల కోసం రక్తదానం చేస్తున్న రక్తదాతలకు,సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞ తలు తెలియజేశారు.

## రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలి

**- చైర్మన్ నరసింహారెడ్డి**

**సూర్య నిజాంసాగర్**



ప్రాథమిక వ్యవసాయ సహకార సం ఘంలో రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలని అచ్చంపేట్ సొసైటీ చైర్మన్ కయ్యం నరసింహారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అచ్చంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో మహాజ నసభ జరిగింది. ఈ సభలో ముందుగా సంఘం కార్యదర్శి సంగమేశ్వర్ గౌడ్ సొసైటీ జమా ఖర్చుల నివేధికను చదివి వినిపించారు. 2025 రబీ సీజన్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి 1, 09,95 7 బస్తాల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ధాన్యం విక్రయించిన 837 మంది రైతుల ఖాతాల్లో రూపాయలు 10,20,40, 096 జమ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుండి వరి ధాన్యం కొను గోళ్లకు సంబంధించిన కమిషన్ 18 లక్షల 53 వేల రూపాయలు వచ్చింద న్నారు. ప్రభుత్వం నుండి సంఘానికి ఇంకా సుమారు 61 లక్షల రూపా యలు రావాల్సి ఉందన్నారు అనంతరం అధ్యక్షులు నరసింహారెడ్డి మాట్లా డుతూ ఈ సంవత్సరం 36 మంది కొత్త సభ్యులకు 26,95,900 రూపా యలను స్వల్పకాలిక రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు గత సంవ త్సరం 2024- 25 కు సంబంధించిన దీర్ఘకాలిక రుణాలు 1,34,73,000 రూపాయలను సభ్యుల నుండి వసూలు చేయడం జరిగిందన్నారు. 2024- 25 ఆడిట్ రిపోర్టు ప్రకారం 85 లక్షల 15 వేల రూపాయలతో సంఘం లాభాల్లో ఉందన్నారు. సంఘ సభ్యులు తీసుకున్న రుణాలు సక్రమంగా క్రమం తప్పకుండా చెల్లిస్తేనే సంఘం అభివృద్ధి బాటలో మరింత ముందుకు సాగుతుందని అన్నారు. ఈ వానాకాలంలో సైతం రైతులకు ఎలాంటి ఇబ్బ ందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయను న్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ గుమస్తా శ్రీనివాస్, కార్యదర్శి సంగమేశ్వర్ గౌడ్, పాలకవర్గ సభ్యులు, సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య బాన్సువాడ రూరల్.**

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయ ంతి సందర్భంగా బాన్సువాడ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళి అర్పణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ అచ్చగట్ల జీవన్ మాట్లాడుతూ,ఉద్యమకారు డు



అనే పదానికి నిలువెత్తు నిర్వచనం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీఅని కొనియాడారు. స్వాతంత్ర్య సమరయో ధుడిగా మొదలుకొని మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషిం చారన్నారు. ఆయన జీవితం ధైర్యం, ధర్మం, త్యాగం,సేవలకు ప్రతీక అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన కృషి చిరస్మర ణీయ మని అన్నారు .మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ మాట్లాడుతూ, పద్మశాలి ముద్దుబిడ్డగా పేరుగాంచిన కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్రం కోసం మంత్రి పదవిని త్యజించి ప్రజా ప్రయోజ నాల కోసం అహర్నిశలు పోరాడారన్నా రు. ఆయన ప్రతి తెలంగాణవాడికి స్ఫూర్తి ప్రదాత, ఆదర్శప్రా య నాయకు డు అని పేర్కొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చింతల శంకర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

క్విట్ ఇండియా ఉద్యమం,స్వతంత్ర ఉద్యమం, తెలంగాణ ఉద్యమం లో పాల్గొన్న మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ మాట్లడుతూ



తెలంగాణ తొలి, మలి దశ నికార్సైన ఉద్యమకారుడు, తెలంగాణ బాపూజీ, తెలంగాణకు అసలు సిసలు జాతి పిత మాజీ మంత్రివర్యులు మాజీ డిప్యూటీ స్పీకర్ తెలంగాణ కొరకు మొట్ట మొదటి సారి తన MLA పదవికి రాజీనామా చేసిన,మంత్రి పదవిని త్యజించిన త్యాగశీలి, నిబద్ధత కలిగిన రాజకీయ వేత్త, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం శ్రమిం చిన శ్రామికుడు తన 96వ యేట రక్తం గడ్డ కట్టె చలిలో ఢిల్లీలో తెలంగాణ కొరకు దీక్ష చేసిన ధీశాలి సహకారోద్యమానికి నాంది పలికిన నాయకుడు ఎన్నో రకాల సామాజిక సంఘాలను స్థాపించిన,బీసీ సంక్షేమ,సహకార సంఘాలకు మార్గనిర్దేశం చేసిన బీసీ కుల బాంధవుడు శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ (తెలంగాణ) బాపూజీ కి వారి జయంతి సందర్భంగా బీసీ సంఘా లు,అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగి ంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షు లు కొత్తపల్లి మల్లన్న, బీసీ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాముని సుదర్శన్ నేత, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు సబ్బని ధర్మపురి, కృష్ణ హరి,రజక సంఘం జిల్లా అధ్యక్షులు రాజయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ రాజేందర్,బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు శ్రవణ్ కుమార్ గౌడ్, బీసీ యూత్ జిల్లా కార్యదర్శి మహేశ్, వివిధ బీసీ కూల సంఘాల నాయకులు, ఎస్సీ ఎస్టీ మైనారిటీ వివిధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు,కార్యకర్తలు,యువకులు ,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన బోయిని సామయ్య అనారోగ్య ంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ దృష్టికి



తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన మాజీ ఎమ్మెల్యే తక్షణ సహాయం కింద 5 వేల రూపాయలను పార్టీ నాయ కుల ద్వారా పంపించారు. మాజీ ఎమ్మెల్యే పంపిన నగదును శనివారం బాధిత కుటుంబ సభ్యులకు పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో పార్టీ నాయకులు వంగిటి చిన్న నర్సారెడ్డి, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ ఏనుగు వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సాయిరెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజయ్య, నాయకులు కమలాకర్,నర్సారెడ్డి,భాస్కర్ రెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అట్ల బతుకమ్మ వేడుకలు

**సూర్య నిజాంసాగర్**

– జుక్కల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అట్ల బతుకమ్మ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. రంగు రంగుల పువ్వులతో తయారు చేసిన బతుకమ్మ లను ఆయా గ్రామా ల్లో ఒక చోట చేర్చి బతుకమ్మల



చుట్టూ మహిళలు పాటలు పాడుతూ బతుకమ్మ వేడుకలను ఉత్సాహంగా, ఉల్లాసంగా, సంతోషంగా జరుపుకున్నారు. గ్రామాల్లో ఆట పాటల అనంతరం బతుకమ్మ లను ఆయా గ్రామాల సమీపంలో గంగమ్మ ఒడిలో నీటిలో వదిలారు.

## రైతులకు మెరుగైన సేవలు అందించాలి

**సూర్య- బిక్కనూర్**




సొసైటీల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని, మండలంలోని అంతంపల్లి సింగిల్ విండో సొసైటీ చైర్మన్ వెంకట్ రెడ్డి చెప్పారు. శనివారం స్థానిక సొసైటీ కేంద్ర ఆవరణలో జిల్లా సింగిల్ విండో సొసైటీ సీఈఓ ల అధ్యక్షుడిగా నియమితులైన స్థానిక సొసైటీ సీఈవో శ్రీనివాస్ ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనను జిల్లా సొసైటీ సీఈఓ ల సంఘ అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి కృషి చేసిన సొసైటీ సీఈఓ లకు, తాను పనిచేస్తున్న అంతంపల్లి సొసైటీ పాల కవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ సీఈఓ ల సమస్యలే కాకుండా రైతుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణంలో కొత్త బస్టాండ్ సర్కిల్లో శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా BRS శ్రీ గంప గోవర్ధన్ Ex M L A అసెంబ్లీ ఇంచార్జి గారి ఆదేశాల మేరకు B R S పట్టణ శాఖా ఆధ్వర్యంలో వారి జయ



ంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా జరుపుకొన్నాం ఈ సందర్భంగా శ్రీ జూకంటి ప్రభాకర్ రెడ్డి B R S పట్టణ అధ్యక్షులు మరియు శ్రీ అర్కల ప్రభాకర్ యాదవ్ Ex కౌన్సిలర్ సీనియర్ నాయకులు BRS మాట్లాడుతూ శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు తెలంగాణ రాష్ట్రా సాధన కోసం ఎంతో కృషి చేసినారు తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పాల్గొని లక్షలాది మంది తెలంగాణ ప్రజలు కు స్ఫూర్తి నిప్పినారు తెలంగాణ కోసం పదవులని, తన ఆస్తులను త్యాగం చేసినరూ కావున వారి ఆశయాలను మన అందరం కలిసి పని చేయాల్సిన అవసరం ఉంది ఈ కార్యక్రమం లోగానీ శ్రీనివాస్ అధికార ప్రతినిధి శ్రీ నాజీరోధిన్ Ex కౌన్సిలర్, మల్లేష్ యాదవ్ ex కౌన్సిలర్, మాసుల లక్ష్మీనారాయణ ex కౌన్సిలర్ కోతింటి శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు, లద్దూరి క్రిష్ణ యాదవ్, షౌకత్ అలీ, మజీద్ , గిరిని వెంకట్, లింగం యాదవ్ సంపత్ పృథ్వీ సంఘీ శ్యామ బెంజర్ల ప్రభాకర్ రెడ్డి షానూర్, భూమయ్యా , మన్సూర్ గంగా గౌడ్ సలీం లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య,బీర్కూర్**

మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయ కులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. రాష్ట్ర ంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించినందుకు మండలంలోని



రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని శంకర్ తెలి పారు. మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని, ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు మరియు బీసీలకు రిజర్వేషన్లు ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతు ందని ఆయన తెలియజే సారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘు, లింగాయత్ జిల్లా అధ్యక్షులు బసవరాజ్ పటేల్ ,ఏఎంసి వైస్ చైర్మన్ యామ రాములు, డిసిసి కార్యదర్శి కాంత్ రెడ్డి, శశికాంత్, సందీప్, కోరిమె రఘు ఉన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు ఎస్సై శివకుమార్

**- 3 ఇసుక ట్రాక్టర్లు సీజ్**

**సూర్య నిజాంసాగర్**

ఎలాంటి అనుమతులు లేకుండా అక్ర మంగా ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై శివకుమార్ అన్నారు. శనివారం పెద్ద ఆరేపల్లి గ్రామ శివారులోని స్మశాన వాటిక



సమీపంలో గల మంజీరా లో నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను ఆయన పట్టుకున్నారు. సీజ్ చేసిన ఇసుక ట్రాక్టర్లను నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిం దన్నారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలించవద్దని ఆయన ప్రజల కు సూచించారు.

# కామారెడ్డి జిల్లా కేంద్రంలో పర్యటించిన హైకోర్టు న్యాయమూర్తి

## - జస్టిస్ నర్సింగ్ రావు నందికొండ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మరియు కామారెడ్డి జిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ నర్సింగరావు నందికొండ శనివారం రోజున కామారెడ్డి జిల్లా న్యాయస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా ప్రథమ జిల్లా జడ్జి డాక్టర్ CH. V. R. R. వరప్రసాద్ , జిల్లా న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు కోర్టు సిబ్బంది, హైకోర్టు న్యాయమూర్తి కి ఘన స్వాగతం పలికారు. మొదట వృక్షార్చన కార్యక్రమం నిర్వహించ బడింది. ఇందులో గౌరవనీయ న్యాయమూర్తి స్వయంగా మొక్క నాటగా, ఆయన వెంట జిల్లా కలెక్టర్ అశీష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఏ.ఎస్.పీ. చైతన్య రెడ్డి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కామారెడ్డి కార్యదర్శి టీ. నాగరాణి సీనియర్ సివిల్ జడ్జి కామారెడ్డి డాక్టర్ సూర సుమలత ప్రథమ జూనియర్ సివిల్ జడ్జి కే. సుధాకర్ , అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి. దీక్ష జూనియర్ సివిల్ జడ్జి






వినీల్ కుమార్ (బిచ్కుంద), సుష్మ (యెల్లారెడ్డి), భార్గవి (బాన్సువాడ) జిల్లా అటవీ అధికారి నిఖిత మొక్కలు నాటారు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తి , జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, ఇండియన్ అనంతరంరెడ్‌క్రాస్ సొసైటీ కామారెడ్డి శాఖ మరియు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బి. దీక్ష స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జస్టిస్ నర్సింగరావు నందికొండ కి ప్రథమ జిల్లా జడ్జి డాక్టర్ CH. V. R. R. వరప్రసాద్ మొక్కను అందించారు వేదికపై జిల్లా కలెక్టర్ అశీష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా అటవీ అధికారి నిఖిత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద రమేశ్, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ రాజన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభను ప్రథమ జిల్లా జడ్జి డాక్టర్ CH. V. R. R. వరప్రసాద్ జస్టిస్ నర్సింగరావు నందికొండ గారిని ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అశీష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అడ్వకేట్ / గవర్నమెంట్ ప్లీడర్ కె. శ్యామ్ గోపాల్ రావు, కామారెడ్డి బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు డాక్టర్ నీలా బాలచంద్ర ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో రక్తదాతలకు అభినందన పత్రాలు అందజేసి, పండ్లు మరియు రిఫ్రెష్‌మెంట్స్ పంపిణీ చేశారు. ఈ సభ లో ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణాలను కాపాడే పుణ్యకార్యం అని, ముఖ్యంగా తలసెమియా బాధిత చిన్నారులకు ఇది ఎంతో మేలు చేస్తుందని, తానూ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యుడినని హైకోర్ట్ న్యాయమూర్తి తన ప్రసంగంలో పేర్కొన్నారు. తదనంతరం గౌరవ న్యాయమూర్తి, జిల్లా కలెక్టర్ అశీష్ సంగ్వాన్ ని, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రని వాళ్ల పని తీరు మెచ్చి సత్కరించారు. ఆపై జిల్లా లోని న్యాయ మూర్తులతో సమావేశమై జుడీషియల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం కోర్టు భవనాన్ని సందర్శించి, కామారెడ్డి జిల్లా కోర్టుకు ప్రభుత్వం కేటాయించిన భూమిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భార్ రసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయం

**- డి. రాజా నరేందర్ గౌడ్ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు**

**సూర్య ఇందూర్**



స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయం. కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల పట్ల వారిని రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాలలో అభివృద్ధి చేయాలన్న చిత్తశుద్ధి కి ఇది నిదర్శనం. అగ్రవర్ణమైన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్గం బిసి రిజర్వేషన్లు అమలు కోసం మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ, టిపిసిసి అధ్యక్షులు అహర్నిశలు కృషి చేసారు. బిసి సమాజం పక్షాన, కాంగ్రెస్ పార్టీ తరపున వారికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేసేందుకు కృషి చేసింది.రాజకీయ, సాంకేతిక, న్యాయ పరమైన, రాజ్యాంగ పరమైన అన్ని రకాల చర్యలు తీసుకొని ఇప్పుడు జీవో ఇచ్చింది దేశంలో ఒక పకడ్బందీగా, కులఘనన చేపట్టి, బీసీ కమిషన్ వేసి అన్ని రకాలుగా సాంకేతికంగా సమాచారాన్ని సేకరించి రిజర్వేషన్లు అమలు చేసేందుకు జీవో ఇచ్చింది. ఇది కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి కి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్న తపనకు నిదర్శనం. అన్ని వర్గాలు సహకరించలని కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

**సూర్య,లింగంపేట్**



స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా పనిచేయాలి లింగంఎట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ కార్యకర్తలకు సూచించారు.ఆయన శనివారం ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశాల మేరకు లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ గ్రామంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కురుమ సంగయ్యను, ఉపాధ్యక్షుడిగా పరంధాములను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎంవైఎఫ్ అధ్యక్షుడు నగేష్, మండల కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు దూరిశెట్టి అశోక్, కౌడ రవి, బైరయ్య,మండల నాయకులు తుమ్మలపల్లి శ్రీనివాస్ రెడ్డి,జంగంపల్లి సాయగౌడ్, వాహబ్,సుప్పాల రాజు,కుమ్మరి రాజు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నీ ప్రారంభించిన

**- ఆర్డిఓ పార్థసింహారెడ్డి**

**- జ్యోతి ప్రజ్వలన చేసిన మున్సిపల్ కమిషనర్ మహేష్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంలో ( ఏ టి సి ) అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ప్రారంభంచారు ఎల్లారెడ్డి మున్సిపల్ పట్టణంలో ఉపాధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో శనివారం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రిన్సిపాల్ రూపా నాయక్, (ఏ టి ఓ). చంద్రశేఖర్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన (ఏటీసీ) అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ని ఆర్డిఓ పార్థ సింహారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ముందుగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేష్ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం ఆర్డిఓ పార్థ సింహారెడ్డి మాట్లాడారు ఈ. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ద్వారా నిరుద్యోగ యువతకు మెరుగైన శిక్షణ అందించి, ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆర్డిఓ పార్థ సింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ మహేష్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మా రెడ్డి రజిత వెంకట్రామిరెడ్డి,మాజీ జెడ్పిటిసి,లు, సామెల్, ఉషా గౌడ్, కాంగ్రెస్ మండల పట్టణ, అధ్యక్షులు, కురుమ సాయిబాబా, పాతకుల వినోద్ గౌడ్, విద్యాసాగర్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నాగం శంకరయ్య, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ద్విచక్రవహనం చోరీ - కేసు నమోదు

**సూర్య మోపాల్**

మోపాల్ మండల్ న్యాల్ కల్ పంపుహౌస్ వద్ద నిలిపి ఉంచిన ద్విచక్ర వహనం చోరీకి గురైందని బాధితుడు సాయిబాబా పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఎచ్ వో సుస్మిత తెలిపారు. డిచ్ పల్లి మండలం ధర్మారం గ్రామానికి చెందిన సాయిబాబా పని నిమిత్తం వచ్చి న్యాల్ కల్ పంపు హౌస్ వద్ద వాహనం నిలపగా చోరికి గురైనట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఎచ్ వో తెలిపారు.

## మస్కట్‌లో భారత రాయబారిని కలిసిన బల్ల కుటుంబం

**సూర్య రాజంపేట**

ఒమన్ రాజధాని మస్కట్‌లో తెలంగాణ సాంప్రదాయ బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన భారత రాయబారి గోదావరి వెంకట శ్రీనివాసరావును రాజంపేట మండల కేంద్రానికి చెందిన ఎన్నారై బల్ల ఆంజనేయులు, బల్ల శ్రీనివాస్, బల్ల సాయి తేజలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాయబారి భారత్‌కు సంబంధించిన వీసా సమస్యలు, ప్రమాదాలు లేదా ఇతర ఇబ్బందులపై ఎప్పటికప్పుడు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. బల్ల కుటుంబ సభ్యులు రాయబారిని కలిసినందుకు ఆనందం వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అసెంబ్లీ ఇంచార్జి ఆదేశాల మేరకు బి ఆర్ ఎస్ పట్టణ శాఖా ఆధ్వర్యంలో జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులుజూకంటి ప్రభాకర్ రెడ్డి,లు మాజీ కౌన్సిలర్ ,అర్కల ప్రభాకర్ యాదవ్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్రా సాధన కోసం ఎంతో కృషి చేసినారు తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పాల్గొని లక్షలాది మంది తెలంగాణ ప్రజలు కు స్పూర్తి నింపారు. తెలంగాణ కోసం పదవులని, తన ఆస్తులను త్యాగం చేశారు. కావున వారి ఆశయాలను మన అందరం కలిసి పని చేయాల్సిన అవసరం ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ నజీరోధిన్,, మల్లేష్ యాదవ్ మాసుల లక్ష్మీనారాయణ, టిఆర్ఎస్ నాయకులు కోతింటి శ్రీనివాస్ రెడ్డి లద్దూరి క్రిష్ణ యాదవ్, షౌకత్ అలీ, మజీద్ , గిరిని వెంకట్, లింగం యాదవ్ సంపత్ పృథ్వీ సంఘీ శ్యామ బెంజర్ల ప్రభాకర్ రెడ్డి షానూర్, భూమయ్యా , మన్సూర్ గంగా గౌడ్ సలీం లు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కార భారతి కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి శాఖ మాతృ శక్తి విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు సరంపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతున్న మహిళలు మన జాతి సంపదగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన పాటల పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ పాత సాంప్రదాయాలను గుర్తు చేసుకొని సంతోషించారు. ఈ సందర్భంగా పాటల పోటీలలో విజేతలకు బహుమతులు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సంస్కార భారతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జి సమ్మిరెడ్డి గారు మహిళలను అభినందించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పాతూరి సత్య ప్రసాద్ మాతృ శక్తి కన్వీనర్ నాగపురి ప్రసన్న, రాజు ఉపాధ్యక్షులు చిన్న సిద్ధిరాములు ఇతర సంస్కార భారతి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 6th వార్డు సరంపల్లి మాజీ కాన్సిలర్ ఆకుల రూప రవికుమార్, VDC అధ్యక్షులు M. సిద్ధిరాములు, కె. శాంరావు, ములక శ్రీనివాస్, A. భాస్కర్, M. దయాకర్ G. రమేష్, G. స్వామి B. అనిల్ K.రాజారాం P. రాజయ్య ఇతర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జిల్లా ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య ఇందూర్**



ఆయుష్ ఉన్నత అధికారుల ఆదేశాలతో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బాపూజీ చిత్ర పటానికి పూల మా ల వేసి నివాళులు అర్పించిన జిల్లా ఆయుష్ విభాగం ఇన్చార్జి డాక్టర్ జె గంగా దాస్ ఈ రోజు నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల లో జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో యోగ వైద్యుడు తిరుపతి, ఆయుష్ విభాగం ఫార్మ సి స్ట లు న్యవనంది పురుషోతం ఉమా ప్రసాద్, నీరజ, పారామెడికల్ సిబ్బంది రమేష్, భిక్షపతి. టీబీ విభాగం ఉద్యోగులు.. డయాలసిస్ కేంద్రం ఉద్యోగులు పాల్గొన్నారు.

# డిఎస్ కు నివాళ్ళు అర్పించిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

**- కొండా లక్ష్మణ్ బాపూజీ కి ఘన నివాళులు**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ ప్రదేశ్ కమిటీ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ జయంతి సందర్భంగా నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి నిజాంబాద్ నగరంలోని కంటేశ్వర్ బైపాస్ లో గల దళపతి శ్రీనివాస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపురి శ్రీనివాస్ రాజ్యసభ సభ్యునిగా మాజీ మంత్రిగా పిసిసి అధ్యక్షునిగా ఎన్నో ఉన్నత పదవులు చేశారని, రెండు పర్యాయాలు పిసిసి అధ్యక్షుడిగా పనిచేసే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికరణ తీసుకువచ్చిన ఘనత డి శ్రీనివాస్ దే అన్నారు. డి శ్రీనివాస్ ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఉమ్మడి రాష్ట్రాన్ని నిజాంబాద్ జిల్లాలో ఎంతో అభివృద్ధి పథంలో



నడిపించిన ఘనత డి శ్రీనివాస్ దేని కొనియాడారు. తదుపరి వినాయక్నగర్ లో గల ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి సందర్భంగా పూల మాల వేసి నివాళు లు అర్పించి తెలంగాణ రాష్ట్ర సాధనకై ఎలా పోరడు అన్న విషయాన్నీ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆసిఫాబాద్ వంకిడి గ్రామంలో జన్మించి స్వాతంత్రం కోసం పోరాటం చేశారు. ఆసిఫాబాద్ నుండి ఎమ్మెల్యే గా పోటీ చేసి గెలుపొందారు. ఆ తరువాత తెలంగాణ రాష్ట్ర సాధనకై తన ఎంపీ పదవికి రాజీనామా చేశారు. తెలంగాణ రాష్ట్ర పోరాటంలో తన స్థలాన్ని కేటాయించి వాటర్ హౌస్ గా మార్చారు. అయన ఆశయాలను ప్రతి ఒక్క పౌరుడు ఆచరిస్తూ ముందుకు సాగాలి అని కొనియా డారు.ఈ కార్యక్రమం లో డీసీసీ జిల్లా అధ్యక్షులు మనలా మోహన్ రెడ్డి,ఎఏంసి చైర్మన్ ముప్పా గంగాధర్,డిచిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, మాజీ ఎంపీపీ యాదగిరి నాయక్, పద్మశాలి నగర అధ్యక్షులు పెంటూ దత్తద్రి, పాల్గొన్నారు.

## పోలీస్ కార్యాలయంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**- స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని కృషి చేసిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ**

**- జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధుడు, తొలి మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంలో జిల్లా ఎస్పీ. రాజేష్ చంద్ర, కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ మహనీయులు అని, మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని, ఆస్తులను సైతం దానం చేసి, స్వాతం త్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఐదు దశాబ్దాలపాటు అలుపెరగని కృషి చేసిన దేశసేవకు అంకితమైన వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆలోచనలు, త్యాగం, ప్రజాసేవకు అంకితభావం అందరికీ ఆదర్శమని, యువత ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలి, సమాజానికి ఉపయోగపడే మార్గంలో నడవాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ టి. శ్రీధర్, ఆర్ఐలు నవీన్, కృష్ణ, డిపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది మరియు ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి రోజు శ్రీ సర్వదేవపురం జ్యోతి కల్కి ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




తెలంగాణ రాష్ట్రం కామారెడ్డి జిల్లాలో మొట్టమొదటి శ్రీ పరంజ్యోతి కొలువై ఉన్న శ్రీ సర్వదేవ పరంజ్యోతి భగవతి ఆలయంలో జరిగే విజయదశమి ఉత్సవానికి స్వాగతం తెలియజేస్తూ ఈ పవిత్ర విజయదశమి పండగ రోజున శ్రీ సర్వదేవపరంజ్యోతి భగవతి కి బంగారం అనగా జంబి సమర్పించి అమ్మవారి అనుగ్రహాన్ని పొందగలరని ఇదే మా ఆహ్వానం. ఆలయంలో శమీ వృక్ష పూజ కలదు దర్శనం అనంతరం భక్తులందరికీ అమ్మవారికి అర్చన చేసినటువంటి కుంకుమ ఇవ్వబడును సోమతీర్థం ప్రసాద వితరణ కావున భక్తులందరూ ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆ అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని సమయం ఉదయం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఉంటుందని శ్రీ సర్వదేవ పరంజ్యోతి భగవతి ఆలయం సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎర్రం విజయ్ కుమార్, ఎర్రం వినోద్ కుమార్, Balu ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న పోలీస్ కమిషనర్

**- ఆరవ రోజు లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణ**

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ హెడ్ క్వాటర్స్ యందు నవరాత్రి ఉత్సవా లలో భాగంగా దుర్గా పరమేశ్వరి మాత మందిరము యందు ఏర్పాట్లలో భాగముగా లలితా త్రిపుర సుం దరీ దేవి అలంకరణ సందర్భముగా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథులుగా లిగౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, పాల్గొనడం జరిగింది. వచ్చినటువంటి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా ఆదనపు డీసీపీ ( ఏఆర్ ) రామచంద్రరావు , నిజామా బాద్ ఏసీపి రాజా వెంకట్ రెడ్డి , CTC ఏ సి పి రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం , స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీ శ్రీనివాస్ ( అడ్మిన్ ) తిరుపతి ( వెల్ఫేర్ ) సతీష్ ( హోమ్ గార్డ్) వినోద్ ( ట్రాఫిక్ ) మరియు పోలీస్ హెడ్ క్వార్టర్ సిబ్బంది మరియు పోలీస్ కార్యాలయ సిబ్బంది, సి.సి.ఆర్.బి సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది , హోమ్ గార్డ్స్ విభాగము, రేంజ్ కార్యాలయం సిబ్బంది , స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



## దుర్గమ్మకు కుంకుమార్చన

**సూర్య- నవీపేట్**



మండలంలోని జన్నేపల్లి గ్రామంలో కొలువుదీరిన దుర్గామాత విగ్రహం వద్ద భవాని మాలాధార భక్తులు, మహిళలు శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా సామూహిక కుంకుమార్చన పూజలను నిర్వహించారు. ఈ సామూహిక కుంకుమార్చన పూజలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు భవాని మాలాధార భక్తులతో కలిసి పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మాలధార భక్తులు, మహిళలు కుంకుమార్చన అనంతరం దుర్గామాత అమ్మవారి ఆశీస్సులను అందుకొని తీర్థప్రసాదాలను స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

## ఏఐబిఎస్ఎస్ అధ్యక్షుడిగా కిషన్ నాయక్

**సూర్య మాక్లూర్**



ఆలూరు మండలం కల్లెడ గ్రామానికి చెందిన కున్సోత్ కిషన్ నాయక్ ఏఐబి ఎస్ఎస్ ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాములు నాయక్,నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు రామావత్ మోహన్ నాయక్ నియామక పత్రాన్ని అందజేశా రు.తనకు ఇచ్చిన పదవి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని కిషన్ నాయక్ అన్నారు.

## బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు

**సూర్య- బిక్కనూర్**



బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ఎస్పీ గార్డెన్లో బతుకమ్మ ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు. అందంగా బతుకమ్మలను తయారు చేసిన మహిళలకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ ఉత్సవాలను పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్, సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, పార్టీ పట్టణ సీనియర్ నాయకుడు తాటిపాముల విజయ్ గౌడ్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్యం కోసం రూ.2 లక్షల ఎల్ఓసి లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే వేముల

**సూర్య కమ్మర్ పల్లి**



మండల కేంద్రానికి చెందిన గజ్జెల విజయలక్ష్మి గుండె సంబంధిత సమస్య తో తీవ్ర ఇబ్బంది పడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చేరగా స్థానిక నాయకు లు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాగా బాధితుని కుటుంబ సభ్యులకు రూ. 2 లక్షల ఎల్ఓసి లెటర్ ను శనివారం అందజేసిన మాజీ మంత్రి, ఏమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి,వారి కుటుంబం ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని అతని ఆపద సమయంలో చేసిన సహాయం మరువ లేనిదని కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఎల్లారెడ్డి సొసైటీ కార్యాలయంలో పాలక వర్గం తో రైతుల కోసం పలు తీర్మానాలు..!

**- సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘం ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి మహాజన సభలో. పి ఎ సి ఎస్ చైర్మన్ ఏగుల నర్సింలు అధ్యక్షతన నిర్వహిం చారు ఈ మహాజన సభలో కార్యవర్గ సభ్యులు , సంఘ సభ్యులు పాల్గొనగా రైతుల కొరకు పలు తీర్మానాలను సొసైటీ సెక్రటరీ విశ్వనాథం చదివి వినిపించారు.యాసంగి లో కొనుగోలు చేసిన ధాన్యానికి 500 బోనస్ మంజూరు చేయుట, ఆకాల వర్షం కు నష్ట పోయిన రైతుకు పరిహారం కింద ఎకరానికి 30000/- చెల్లించాలని, అదేవిధంగా రైతులకు ఏక కాలంలో ఋణ మాఫీ కావాలని లక్ష్మపూర్ గ్రామంలో షెడ్డు నిర్మించాలని అందరూ కలిసి తీర్మానించినట్లు తెలిపారు .ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు ,బాలరాజు లక్ష్మణ్ , రైతులు సొసైటీ క సెక్రటరీ విశ్వనాథం తోపాటు సొసైటీ సిబ్బంది పాల్గోని సమావేషన్నివిజయవంతం చేశారు

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్

**సూర్య- నవీపేట్**



పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తుందని యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్నదొడ్డి ప్రవీణ్ అన్నారు. మండల ంలోని నాళేశ్వర్ గ్రామంలో వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్యం పొందిన 8 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 2.24 లక్షల చెక్కులను శనివారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ. ఏ ఒక్కరు వైద్యం కొరకు ఇబ్బంది పడకూడదనే ఆశయంతో స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పని చేస్తున్నారని తెలిపారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్నారని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆయన పనిచేస్తున్నారని అన్నారు. లబ్ధిదారుల తరఫున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు సంపత్, మాజీ సర్పంచ్ నర్సింగ్ రావు, పెద్ద భీమ్ రెడ్డి, తోట పోతన్న,హన్మండ్లు, కొండయ్య, పోశెట్టి, నరేందర్, మైముద్, భోజన, నడిపన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి ఉత్సవాలు నిర్వహించిన

**- పద్మశాలి అధ్యక్షులు విద్యా రవికుమార్.నేత (న్యాయవాది) - పద్మ పండరి నేత**

**సూర్య ఎల్లారెడ్డి**

కొండా లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి సందర్భంగా ఎల్లారెడ్డి మండల, పట్టణ అధ్యక్షులు విద్య రవికుమార్ , పద్మ పండరి (ప్రముఖ న్యాయవాది) కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మాట్లాడారు, వారు మాట్లాడుతూ క్విట్ ఇండియా పోరాటం, గైరీ ముల్కీ ఆందోళనలో, తెలంగాణ తొలి దశ, పోరాటం లోనూ, అలాగే మలిదశ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించిన స్వాతంత్ర సమరయోధులు, కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు, మాజీ మంత్రి వర్యులు కీర్తిశేషులు కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి ఉత్సవాలను



ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలి మండల పట్టణ అధ్యక్షులు విద్య రవికుమార్ నేత , పద్మ పండరి నేత ఆధ్వర్యంలో పట్టణ పద్మశాలి సంఘ భవనంలో శనివారం ఘనంగా నిర్వహించారు .. ఇట్టి కార్యక్రమంలో పట్టణ పద్మశాలి అధ్యక్షులు విద్య రవికుమార్ నేత, ఎల్లారెడ్డి మండల పద్మశాలి అధ్యక్షులు పద్మ పండరి నేత, మండల ప్రధాన కార్యదర్శి షేర్ల ప్రభు లింగం నేత, ఎల్లారెడ్డి డివిజన్ పద్మశాలి అధ్యక్షులు దేవసాని పోశెట్టి నేత, జిల్లా పద్మశాలి కార్యవర్గ సభ్యులు నేత, ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలి ప్రధాన కార్యదర్శి పద్మ కాశీరాం నేత, పద్మ బాలకిషన్ నేత, గుజ్జరి లక్ష్మీనారాయణ నేత, కోశాధికారి గూడ రామ కృష్ణ నేత, ఉపాధ్యక్షులు తమ్మల శ్యాంసుందర్ నేత, మూడ దుర్గయ్య నేత, కార్యదర్శిలు తాటి చెట్టు శ్రీనివాస్ నేత, మరియు చెన్న శ్రీనివాస్ నేత, మలిపెద్ది లింగమూర్తి నేత, శిలివారి రాజ శేఖర్ నేత, ఎల్లారెడ్డి మండల కార్యవర్గ నేతలు గంజి లక్ష్మీనారాయణ నేత కొంక ఆంజనేయులు నేత, కాశీరాం నేత పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా

**- ఎమ్మెల్యే విజయ రమణారావు**

**- ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు**

**సూర్య- సుల్తానాబాద్**



చేనేత కార్మికుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా అని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుడు, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని చేనేత సహకార సంఘంలో ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, చేనేత కార్మికుల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి, చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సుల్తానాబాద్ నుండి చేనేత సహకార సంఘం, పద్మశాలి సంఘం ప్రతినిధి బృందాన్ని సీఎం, మంత్రి తుమ్మల వద్దకు తీసుకువెళ్లి చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు గుండా మురళి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మినుపాల ప్రకాశరావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం అధ్యక్షుడు చీకట్ల మలయ్య, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల రామ్మూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు సాయిరి మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐల రమేష్, జిల్లా పద్మశాలి సంఘం యువజన విభాగం అధ్యక్షుడు మేరుగు యాదగిరి, బిరుదు కృష్ణ, ఏజిపి దూడం ఆంజనేయులు, గురు స్వామి మిట్టపల్లి మురళి, గోలి శ్రీనివాస్, సామల హరికృష్ణ, సామల రాజేంద్రప్రసాద్, పన్నాల రాములు, మేరుగు వెంకటేశం, అమిరిశెట్టి రాజలింగం, ఆడెపు సదానందం, ఎలిగేటి రమేష్, గోలి శ్రీనివాస్, కామని వెంకటరమణ, పల్లా సురేష్, మేడి శ్రీనివాస్, విష్ణు, వసీం, గాదాసు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులు అందుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డిజిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గం తాడ్వాయి మండలం దేవాయిపల్లి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి కుటుంబ సభ్యులతో దుర్గామాతకు పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మంగా ఉన్న ప్రతి వారికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నూతన డిజిపిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**సూర్య నిజాంసాగర్**



తెలంగాణ రాష్ట్ర నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్( డిజిపి ) గా నియమితులైన బి. శివధర్ రెడ్డి ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు శనివారం హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# కారు ఢీకొని స్కూటరిస్ట్ మృతి

**- మృతి చెందిన కామారెడ్డి వాసి సూర్యారావు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



గుర్తు తెలియని కారు డి కొని కామారెడ్డి వాసి సూర్యారావు మృతి చెందారు. 44 జాతీయ రహదారి కుప్రియల్ వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సూర్యారావు ను కారు ఢీకొనడం తో సూర్యారావు అక్కడికక్కడే మృతి చెందారు. సదాశివనగర్ మండలం కుప్రియాల్ వద్ద కారు ఢీకొని స్కూటీ పై వెళ్తున్న రిటైర్డ్ ఆర్టీసీ కండక్టర్ మూతినేని సూర్యారావు శనివారం మృతి చెందాడు. శనివారం కామారెడ్డి లోని తన నివాసం నుండి హోండా యాక్టివా పై బయలుదేరి కుప్రియల్ ఉడిపి హోటల్ వైపు వెళుతుండగా కారు డి కోంది. వెనుక నుండి వస్తున్న కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిసింది.

# ఆశావాహుల "ఆశలపై"... నీళ్లు చల్లిన పిటిషన్!

**సూర్య కామారెడ్డి టౌన్**



ప్రస్తుతం అందరి నోట స్థానిక సంస్థల ఎన్నికల గూర్చి చర్చ జరుగుతున్న తరుణంలో ప్రభుత్వం ఎన్నికలకు సిద్ధమంటూ ఎన్నికల అధికారులతో మీటింగ్లు పెడుతూ అధికారులను అప్రమత్తం చేస్తూ 42 శాతం రిజర్వే షన్ తో ఎన్నికలు జరిపిస్తామని హడావుడి చేస్తున్న తరుణంలో ఆశావాహు ల్లో జీవం పోసినట్టు అయింది కానీ ఎట్టకేలకు శనివారం రోజున హైకో ర్టులో 42 శాతం రిజర్వేషన్ పై పిటిషన్ వేయడంతో ఆశా ఆశావాహుల ఆశలపై నీళ్లు చల్లినట్లు అయింది, దీంతో నాయకులు తల పట్టుకుంటున్నారు.

# గొప్ప త్యాగశీలి కొండ లక్ష్మణ్ బాపూజీ

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో శనివారం రోజున తెలంగాణ గెజిటెడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి గొప్ప త్యాగశీలి అని తెలంగాణ లోజడని అసోసియేషన్ సభ్యులు కొనియాడారు , కొండా లక్ష్మణ్ బాపూజీ ఈ తరం వారికి మార్గదర్శకమని తెలంగాణలో అన్ని వర్గాలు ఆయన జయంతిని ఈ రోజున జరుపుకుంటారని ,ఈ సందర్భంగా అధ్యక్షులు దేవేందర్ జనరల్ సెక్రెటరీ సాయి రెడ్డి మౌనిక రెడ్డి శశికిరణ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ఏటిసి కేంద్రాల ఏర్పాటు

**- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

విద్యార్థులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ఏటిసి కేంద్రాలను ఏర్పాటు చేసిందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారంజగిత్యాల రూరల్ మండల నర్సింగపూర్ శివారులో నిర్మించిన అధునాతన సాంకేతిక కేంద్రాన్ని సీఏం రేవంత్ రెడ్డి వర్చువల్ గా ప్రారంభించాగా ప్రారంభ కార్యక్రమంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తదితరులు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాల ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో యువతకు గొప్పగా ఉపాధి కల్పనలో విజయం సాధించాలని ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఐటిఐ కాలేజీ లో సాంకేతిక పరిజ్ఞానం అందించే విధంగా అధునాతన సాంకేతిక కేంద్రాన్ని ఏర్పాటు చేయటానికి సుమారు 33 కోట్లు కేటాయించారని అన్నారు. ప్రస్తుతం 5 కోట్లు ఖర్చుతో ప్రారంభించటం జరిగిందని, 175 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.




# అక్టోబర్ రెండు గురువారం విజయదశమి.

**- భక్తిశ్రద్ధలతో దుర్గామాత పూజలు.**

**- రాష్ట్ర అర్చక దూపదీప నైవేద్య సంఘం కార్యవర్గ సభ్యులు నిట్టూరి అంబరీష్ శర్మ.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

అక్టోబర్ రెండు గురువారం న విజయదశమి దసరా వేడుకలు నిర్వహించుకోవాలని అర్చక ధూప దీప నైవేద్య సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిట్టూరి అంబరీష్ శర్మ తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని వివిధ గ్రామాల్లో దుర్గ మాత శరన్నవరాత్రి వేడుకలు నిర్వహిస్తున్నారు. దుర్గా దేవత మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి రెండవ రోజు శ్రీ గాయత్రీ దేవి మూడవరోజు శ్రీ అన్నపూర్ణ దేవి నాలుగవ రోజు శ్రీ కాత్యాయని దేవి అయిదవరోజు శ్రీ మహాలక్ష్మీదేవి ఆరవ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిందని, ఏడవ రోజు శ్రీ మహాషిండే దేవి ఎనిమిదవ రోజు శ్రీ సరస్వతీ దేవి తొమ్మిదవ రోజు శ్రీ దుర్గాదేవి పదవరోజు శ్రీ మహిషాసుర మర్దినిగా, 11వ రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనం ఇస్తుందని అర్చక పూజారులు, ధూప దీప నైవేద్య సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిట్టూరి అంబరీష్ శర్మ తెలిపారు. ఎంగిలి పూల బతుకమ్మ అమావాస్య రోజున ప్రారంభమైన ఉత్సవాలు 9వ రోజు సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకోవడం ఆనవాయితీ అని, అనాదిగా వస్తున్న ఆచారమని ఆయన తెలిపారు. సోమవారం రోజున మధ్యాహ్నం నుండి పూర్తిగా అష్టమ తిథి ఉంది కావున సోమవారం సద్దుల బతుకమ్మ జరుపుకోవడం జరుగుతుందన్నారు. అక్టోబర్ రెండున గురువారం విజయదశమి వేడుకలు, శమీ పూజ కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని ఎందుకనగా దశమి మరియు శ్రవణ నక్షత్రము ఉంది కావున గురువారము జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. ఈనెల 29 సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలని, మంగళ వారము, బుధవారం ఏడ ఉంటుందని గురువారం అక్టోబర్ 2న విజయదశమి దసరా వేడుకలు జరుపుకోవాలన్నారు. ఇందులో ఎటువంటి సందేహం లేదని నిట్టూరి అంబరీష్ శర్మ చెప్పారు. దుర్గామాతకు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. మహిళలు, నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డి మండలం లో ఘనంగా అట్ల బతుకమ్మ సంబరాలు..!

**- చెరువు, కుంటల వద్ద మున్సిపల్ సిబ్బందిని నియమించిన**

**- మున్సిపల్ కమిషనర్ మహేష్**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మున్సిపల్ లోని ఆయా వార్డులలో నందు గౌడ్స్ కాలనీ , సోమార్ పెట్ రోడ్డు వద్ద, స్థానిక హనుమాన్ ఆలయం వద్ద, కళ్యాణి బేస్, సాతల్లి బేస్, రాజేందర్ రోడ్, గాంధీనగర్ తోపాటు చుట్టుపక్కల గ్రామాలలో తదితర ప్రాంతాల్లో మహిళలందరూ భక్తిశ్రద్ధలతో బతుకమ్మను తీరొక్క పూలతో అలంకరించి వైభవంగా బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ ఘనంగా నిర్వహించుకున్నారు అనంతరం మహిళలందరూ కలిసి ఆయా కుంటలలో చెరువులలో బతుకమ్మలను నిమజ్జనం చేసారు స్థానిక మున్సిపల్ కమిషనర్ మహేష్ ఆధ్వర్యంలో ఆయా వార్డులో మార్కింగ్ వేసిన స్థలాలలో మహిళలు బతుకమ్మలను పెట్టి ఆటలు ఆడారు మున్సిపల్ సిబ్బంది ఆయా కుంటల వద్ద వెళ్లకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు